www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 సెప్టెంబర్ 2023 5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

23న వామపక్షాల రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

విద్యుత్ ఛార్జీల పెంపుదలను, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని నిరసిస్తూ అమలాపురంలో ఈ నెల 23న వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు కారం వెంకటేశ్వరరావు, కె.సత్తిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు అమలాపురంలో సిపిఐ కార్యాలయం ఎర్రవంతెన రోడ్డు నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని విజయవాడలో జరిగిన వామపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించిందన్నారు. అందులో భాగంగా అమలాపురంలో 23న రౌండ్ టేబుల్ సమావేశం, కలెక్టర్ కార్యాలయం వద్ద 27న ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు

▸ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను సత్వరం పరిష్కరించే విధం పర్యవేక్షణ అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పౌర హక్కుల రక్షణ, ఎస్‌సి, ఎస్‌టిలపై దురాగతాల నివారణ చట్టం అమలుపై జిల్లా అప్రమత్త పర్యవేక్షణ అధికారులతో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయ, పోలీస్, రెవెన్యూ సంబం ధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి నిరుపేదలకు ఉన్నతి పథకం ద్వారా యూనిట్లు మంజూరు చేస్తూ వారి జీవన ప్రమాణాలు పెంపుదలకు పేదరిక నిర్మూలన కార్యక్రమాల ద్వారా పాటుపడాలన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ఎస్‌సి, ఎస్‌టిల రిజర్వేషన్లకు అను గుణంగా యూనిట్లు రాయితీలతో మంజూరు చేస్తూ వారి అభ్యున్నతి పాటుపడాలన్నారు. జిల్లా నీటి యజమాన్య సంస్థ ద్వారా గ్రామాలకు దూరంగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి ఆవాసాలకు అప్రోచ్ రోడ్లు వేయ దంతో పాటు శ్మశానవాటికలకు అనుసంధాన రోడ్లు ఏర్పాటుకు మండల ప్రణాళికలో కార్యాచరణ రూపొందించి అమలు చేయాలన్నారు. అదేవిధంగా ఆయా సామాజిక వర్గాల ఆవాసాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న బడుగు వికాసం ద్వారా జిల్లా పరిశ్ర మల శాఖ యూనిట్లు రాయితీలతో గ్రౌండ్ చేస్తూ ఆయా వర్గాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి చైతన్యం తీసుకుని వస్తూ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆయా సామాజిక వర్గాల యువతకు పరిశ్రమలు సేవారంగాల సమన్వయంతో ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్నారు. వసతి గృహాల్లో ఇంటర్నల్ వైరింగ్ ఆధునీకరించాలని క్రీడా సామగ్రిని సమకూర్చాలన్నారు. పెట్రోలింగ్, సిసి కెమెరాలు నిఘాలో వసతి గృహాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 27న గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎంపిడిఒలు సమన్వయంతో నిమజ్జనం చేపట్టే ఘాట్ల వద్ద లైటింగ్ ఏర్పాట్లతో పాటు గజఈతగాళ్లను భక్తుల రక్షణ కొరకు నియమించాలని ఆదేశిం చారు. పోలీసు రెవెన్యూ అధికారులు ఎస్‌సి, ఎస్‌టి సమస్యలు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించడం తో పాటుగా, ప్రతినెల 30న పౌర హక్కుల దినోత్స వం నిర్వహించాలన్నారు. జిల్లాలో డివిజన్ స్థాయిలో నమోదైన అట్రాసిటీ కేసులు ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవ సమావేశాలను తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని డివిజన్ల వారీగా ఎస్‌సి, ఎస్‌టి కేసులు పరిష్కార పురోగతిని ఆయన సమీక్షిం చారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి ఎస్.శ్రీధర్ డిఆర్ఒ సిహెచ్.సత్తి బాబు, సాంఘిక సంక్షేమ సాధికారిత శాఖ జిల్లా అధికారిని పి .జ్యోతిలక్ష్మి దేవి, డిఎస్‌పిలు అంబికా ప్రసాద్ రామకృష్ణ, ప్రసాద్, వివిధ శాఖలకుచెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ' జయప్రదానికి అంగన్‌వాడీల పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె.కృష్ణవేణి మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. తెలంగాణలో కంటే అదనంగా వేతనాలు చెల్లించాలని, పెన్షన్ గ్రాట్యుటీ ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్ రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లో నాణ్యమైన ఆహారం అందించాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు అందజేశారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు చలో విజయవాడ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్లు పాల్గొనాలని పిలుపు చేశారు. కార్యక్రమంలో కె.వెంకటలక్ష్మి, కె.జయలక్ష్మి, అంజలి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

'జగనన్న ఆరోగ్య సురక్ష'పై సమీక్ష

ప్రజాశక్తి-అమలాపురం

ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె నివాస్ లు అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల డిసిహెచ్ఎస్‌లు, డిఎం హెచ్‌ఒలతో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేలో పురోగతిని సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారిణి పద్మశ్రీ రాణి మాట్లాడుతూ పేదలందరికి అండగా నిలిచి ఆరోగ్య భరోసా కల్పించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరులలో ఆరోగ్యపరమైన అవగాహన కల్పించి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా రూపొందించబడిందని తెలిపారు. ఎఎన్‌ఎంలు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు రెండు బందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ సేవల వివరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీ అనుబంధ ఆసుపత్రుల జాబితాతో కూడిన వివరాలు అందించి ఆయా వైద్య సేవలను సద్వినియోగం చేసుకునే లా అవగాహన పెంపొందించాలన్నారు. శిబిరాల నిర్వహణ సమయానికి వారి హెల్త్ రిపోర్ట్ సిద్ధం చేయాలన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలకు స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్ ద్వారా చికిత్సలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ధ్యేయమన్నారు. ఆరోగ్య సమస్యలున్న వారు వైద్య శిబిరాలకు హాజరయ్యేందుకు ఆయా ప్రాంతాలను తెలియ జేయాలన్నారు. ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను వైద్య, ఆరోగ్య శాఖ ఆధీనంలో ఏర్పాటు చేయనుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, అదనపు డిఎంఅండ్‌హెచ్ఒ భరత్ లక్ష్మి, ఫ్యామిలీ డాక్టర్ ఫిజిషియన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సుమలత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'లో 110 వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-మామిడికుదురు(పి.గన్నవరం)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో అర్జీదారుల నుంచి సుమారు 110 వినతులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, ఆర్‌డిఒ ఎం.ముక్కంటి స్వీకరించారు. జెసి మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి నిబంధనలకు లోబడి తగు పరిష్కార మార్గాలు అర్జీదారు సంతప్తి చెందే స్థాయిలో చూపాలని స్పష్టం చేశారు. అర్జీ దారుని సంతప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కార సరళి ఉండాలని అన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ఒకసారి సమర్పించిన దరఖాస్తు మరల రీఓపెన్(పునరావతం) కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలలో రన్నింగ్ వాటర్ తదితర అత్యవసర సమస్యలపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ఆయా వసతులను పునరుద్ధరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి భీమేశ్వరరావు, రహదారులు భవనాల శాఖ ఇఇ బి.రాము, తహశీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా జెసి

అంతర పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

కొబ్బరి రకాలు, సమగ్ర స్వేచ్ఛ పద్ధతులు, అంతర పంటల సాగు విషయాలపై అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రానికి కొత్తగా ప్రమోట్ అయిన వారికి శాస్త్రవేత్త ఎ. కిరీటి అవగాహన కల్పించారు. కొత్తగా ప్రమోట్ అయిన సిఎస్‌ఎస్ సభ్యులు, ఎఫ్ పిఒ బోర్డు సభ్యులు మహారాష్ట్ర, తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్‌ల్లో కొత్తగా జాయిన్ అయిన నాబార్డ్ అసిస్టెంట్ మేనేజర్ల బందం శుక్రవారం సందర్శించినట్లు ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డా.ఎన్.బి.వి.చలపతిరావు తెలిపారు. అనంతరం క్షేత్ర ప్రదర్శనల ద్వారా ఎరువులు వేయడం, తెగుళ్ల అరికట్టటం, వాటిపై అవగాహన కల్పించారు.

ఉద్యానకేంద్రాన్ని సందర్శించిన నాబార్డు బృందం

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-అయినవిల్లి

విలస జెడ్‌పి హైస్కూల్లో శుక్రవారం టెన్త్ విద్యార్థులకు నడిపల్లి వెంకటసత్య తేజ వర్మ సహకారంతో ఏర్పాటు చేసిన స్టడీ మెటీరియల్ ను అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ కుసుమ లిల్లీమంగేష్వర చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్నా మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి మెను క్రమంతప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ జెవి.కనకదుర్గ, హెచ్‌ఎం పి రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

25న సమగ్ర శిక్ష సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి-ఆలమూరు

విజయవాడలో ఈ నెల 25న జరిగే సమగ్ర శిక్ష సత్యాగ్రహ దీక్ష విజయవంతం కావాలని మండల శాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంఇఒ పి.సాల్మన్ రాజుకు వారంతా సెలవు కోరుతూ వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష సొసైటీలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని, ఔట్సోర్సింగ్‌ను రెగ్యులరైజ్ చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. వీటి కోసం 25న రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష విజయవాడలో చేపట్టనున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో సిఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.66 వేలకు లడ్డూ వేలం

ప్రజాశక్తి-అయినవిల్లి

పోతుకుర్రు రామాలయం వీధిలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్వామి వారి ఉరేగింపు శుక్రవారం నిర్వహించారు. అనంతరం లడ్డు వేలం నిర్వహించారు. ప్రిన్స్ యూత్ లడ్డును రూ.66వేలకు వేలంలో దక్కించుకొన్నారు. సంసాని బాబీ, కుడుపూడి గిరి, ఎన్.కుమర్, కొప్పిశెట్టి శ్రీను, గుత్తుల సతీష్, విత్తనాల శివ తదితరులు పాల్గొన్నారు

మొసలిపై యంత్రాంగం అప్రమత్తం

ప్రజాశక్తి-ఆత్రేయపురం, కొత్తపేట

ఎగువన కురిసిన వర్షాలకు గోదావరి నది ఉధతంగా ప్రవహించడంతో గురువారం బొబ్బర్లంక వద్ద ప్రధాన పంట కాలువలోకి మొసలి రావడంతో స్పందించిన స్థానిక ఎంఎల్‌ఎ ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అధికారి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రైతులు, వినాయక నిమజ్జనం చేసే భక్తులకు మొసలి వలన ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, మొసలిని పట్టుకునే అవకాశాలు పరిశీలించి అమలుచేయాలని అధికారులను ఆయన శుక్రవారం ఆదేశించారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సిఎం జగన్ ఎన్నికల హామీ ప్రకారం సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని శుక్రవారం అమలాపురం మండలం సాకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎపిటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ ను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి దొరబాబు, సరిదే సత్య పల్లం రాజు, పి.బాబూరావు, జల్లి భాస్కరరావు, కుడుపూడి విజయలక్ష్మి, వెంపరాల సూర్యనారాయణ, టేకుమూడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కేంద్రంలో నారీశక్తీవందన్ పేరుతో ప్రవేశపెట్టిన మహిళాబిల్లు లోకసభ, రాజ్యసభల్లో ఆమోదం పొందడంపట్ల కాట్రేనికోన మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా మండల వైసిపి మహిళ అధ్యక్షురాలు , స్థానిక ఎంపిటిసి సభ్యురాలు మోకా చంద్రనాగారత్నం మాట్లాడుతుతూ దేశ చరిత్రలనోనే మనదేశ ప్రజాప్రతినిధులు చరిత్రత్మాక నిర్ణయం తీసుకోవడం మహిళల సాధికారికతకు అద్దంపట్టేటట్లు ఉందని తెలిపారు. రాష్ట్ర యమ్‌యస్‌యమ్ ఈ డైరెక్టర్ నల్లా బేబీ జానకి ప్రసంగించారు. కార్యక్రమంలో కాట్రేనికోన పంచాయతీ పరిధిలోనిమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సిఎం జగన్‌కు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి విచ్చేశారు. **కొత్తపేట** ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం తెలపడం పట్ల రాష్ట్ర స్వచ్ఛ భారత్ అభియాన్ చైర్మన్ పాలూరు సత్యానందం శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మహిళల పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

మహిళలు ఆర్థికంగా పారిశ్రామిక వేత్తలుగా తయారుకావాలని నాబార్డ్ ఎజిఎం వై.సోము నాయుడు అన్నారు. నాబార్డు సహకారంతో ఆక్సిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్వాయర్ మరియు కోకోనట్ ఉత్పత్తుల ఆధారంగా పాశర్లపూడి బాడవలో మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నాబార్డ్ ఎజిఎం ప్రారంభించారు. ఆక్సిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కదిగిరెడ్డి గంగాధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎజిఎ మాట్లాడుతూ ఈదరాడ, జనపల్లి గ్రామాల్లో శిక్షణ జరుగుతుందని 90 మంది మహిళలకు 15 రోజులు పాటు శిక్షణ ఇచ్చి నూతనంగా యూనిట్లు పెట్టుకోవడానికి సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి ఐదుగురు నాబార్డు క్షేత్రస్థాయి అధికారులు, డిఆర్‌డిఎ పీడీ శివశంకర ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

జిల్లా వైసిపి లీగల్ సెల్ అధ్యక్షునిగా అశోక్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వైసిపి లీగల్ సెల్ అధ్యక్షునిగా అమలాపురానికి చెందిన న్యాయవాది కుడుపూడి అశోక్ ను నియమిస్తూ సిఎం జగన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి తాను అందించిన సేవలకు గాను, తనకి ఈ పదవి అందజేసిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తారన్నారు. తనకి పదవి రావడానికి కృషి చేసిన మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణలకు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌కు, ఎంపీ చింతా అనురాధ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారమలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్లో కె.గంగవరం హై స్కూల్ విద్యార్థిని ఓరుగంటి నాగమణి ప్రదర్శనకు జిల్లా ఉత్తమ స్థాయి అవార్డు దక్కింది. విద్యార్థిని ఈనెల 25న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సెమినార్ ఎంపికైనట్లు ఉపాధ్యాయులు గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యం, బ్రహ్మానందంలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థిని వారు అభినందించారు .

పరిశీలిస్తున్న వివిధ శాఖల అధికారులు, నాయకులు

రైల్వే ఓవర్ బ్రిడ్జి కోసం స్థలపరిశీలన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం స్థలపరిశీలన శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. మండపేట తహశీల్దార్ టిఆర్.రాజేశ్వరరావు, రైల్వే, ఎలక్ట్రికల్, రోడ్డు భవనాల శాఖ అధికారులు ఎస్ శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, కె.వీరభద్రరావు, వి రాజేంద్ర ప్రసాద్ లు స్థల పరిశీలన చేశారు. బ్రిడ్జి నిర్మాణం కొరకు భూసేకరణ చేపట్టాలని తహశీల్దార్ ను కోరారు. వీరివెంట స్థానిక వైసీపీ నాయకులు అన్నం దేవుల చంద్రరావు, తుపాకుల ప్రశన్న కుమార్ తదితరులు వున్నారు.

పూర్వ విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్న పాఠశా లల్లో పూర్వ విద్యార్థులు అమెరికాలో స్థిరపడిన కుడుపూడి శ్రీనివాస్,పడాల వెంకట శ్రీరామారావు, బులుసు వీరేంద్ర బాబు, పాఠశాలకు అవసరమైన బాస్కెట్ బాల్ కోర్ట్ నిర్మాణం నిమిత్తమై రూ 1.50లక్షలు సమకూర్చి సరిపడే మెటీరియల్ అందజేశారు. అనంతరం కుడుపూడి శ్రీనివాస్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయనకు హైస్కూల్ హెచ్ ఎం వీధి సురేష్ బాబు శాలువా కప్పి సత్కరించారు. రేవు సొరెడ్డి, పాఠశాల సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు, చెరుకూరి రామకృష్ణ, పాఠశాల పీడీ వరసాల రవికుమార్, పాఠశాల అభివద్ధి కమిటీ మెంబర్ రాయపురెడ్డి బాబి, ఉపాధ్యాయులు పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు.

శ్రీనివాస్‌ను అభినందిస్తున్న దృశ్యం

గోతులు పూడ్చాలని నిరసన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ రామచంద్రపురం రోడ్డులో ఏర్పడిన గోతులను పూడ్చాలని, నియోజకవర్గ బి సి సేన అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ద్రాక్షారామ వద్ద గోతుల్లో ఆయన నిలబడి గోతులు పూడ్చండి ప్రాణాలు కాపాడండి అంటూ ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు ఈ గోతుల్లో పడి క్షతగాత్రులు అవుతున్నారని, పలువురు అంగవైకల్యం పాలయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందన కార్యక్రమంలో ఆర్‌డిఒకు అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ఈ రోడ్డును ఆధునికీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడతామన్నారు.

ఆటో బోల్తా

ప్రజాశక్తి-మండపేట

అధ్వానంగా వున్న మండపేట తాపేశ్వరం రోడ్డులో అదుపు తప్పి లోడ్ ఆటో శుక్రవారం బోల్తా పడింది. మండపేట నుంచి అట్టల లోడ్ తో ద్వారపూడి వైపు వెళుతున్న ఆటో మెహర్ ఆశ్రమం సమీపంలో గోతులు తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు.

సభలో మాట్లాడుతున్న ఆదిత్య

'రైతు నేస్తాన్ని' సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

సొసైటీలో సభ్యులుగా ఉన్న రైతులు రైతు నేస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కటకంశెట్టి ఆదిత్య కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన పిఎసిఎస్ మహాజన సభకు ఆయన అధ్యక్షత వహించారు. రైతు నేస్తం పథకం ద్వారా ఎకరానికి రూ.8 లక్షల రుణాలు ఇస్తున్నామని ఎకరాకు రూ.8 లక్షలు చొప్పున ఎన్ని ఎకరాలు ఉంటే అంత రుణం 12 శాతంపై అందిస్తామన్నారు. సొసైటీలో 2265 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని అన్నారు. 631 మందికి స్వల్పకాలిక రుణాలుగా రూ.1.14కోట్లు, 68 మందికి మధ్య కాలిక రుణాలుగా రూ.1.71 కోట్లు, అందించామన్నారు. 72 మందికి బంగారం తాకట్టు పై రూ.62 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు. సమావేశంలో కాంద్రేగుల శ్రీనివాసరావు, కొల్లాబత్తుల మధుహాసన్, సీఈవో ఆర్ కె. రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ ఎంహెచ్ అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎలుకల సామూహిక నిర్మూలన మందు పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో శుక్రవారం సామూహిక ఎలుకల నిర్మూలన కోసం రైతులకు ఉచితంగా బ్రోమోడయోలిన్ మందును అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీచేశారు. **ఆలమూరు** రైతులకు వరి సాగులో నష్ట నివారణలో భాగంగా సామూహిక ఎలుకల నిర్మూలనకు చర్యలు చేపట్టామని ఆర్‌బికె కమిషనరేట్ సిఎన్‌డిఎ డిడిఎ డి.వెంకటేశ్వరులు, ఆత్మ పిడి వై.జోయతిర్మయి, డిఆర్‌సి కోనసీమ ఎడిఎస్. రాజశేఖర్, డిఎఎసి సెంటర్ శాస్త్రవేత్త ప్రదీప్ కుమార్, టెక్నికల్ ఎఒ మనోహర్ అన్నారు. పెదపల్లలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముందుగా 450 ఎకరాలకు సంబంధించి ఎర తయారు విధానాన్ని వివరించారు. ఇందుకు 1.60 కేజీల బ్రోమోడయోలిన్ మందును, 96 కేజీల నూకలలో 2 కేజీల నువ్వుల నూనెలో కలిపి ఈ ఎర మందును తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలమూరు ఎడిఎ కె.నాగేశ్వరవు, ఎఒ ఎస్.లక్ష్మీలావణ్య, ఎఇఒ కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** శివల ఆర్‌బికె వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎఒ బలుసు రవితో కలిసి మండల వ్యవసాయ శాఖ సలహా సంఘం చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ ఎలుకల నిర్మూన మందు పంపిణీ చేశారు. రవి మాట్లాడుతూ కె.గంగవరం మండలంలో 73 కేజీలు, రామచంద్రపురం మండలం 84 కేజీలు ఎలుకల నిర్మూలన మందు ప్రభుత్వం అందజేసిందన్నారు. మండలంలోని 14,527 మంది రైతులకు దీనిని పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూరి సాయిబాబు, వ్యవసాయ సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారీ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత ఎలుకల నిర్మూలన మందును పంపిణీ చేశారు. **అమలాపురం రూరల్** బండారులంకలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ పెనుమల సునీత ఆధ్వర్యంలో రైతులకు అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రోమోడయోలిన్ మందు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమములో బండారులంక విహెచ్ఎ యమ్.పథ్విరాజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక సొసైటీ వద్ద వ్యవసాయ శాఖ అధికారి ఏసుబాబుతో కలిసి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఛైర్‌పర్సన్ పెంకె గంగాధర్ రైతులకు ఎలుకల నిర్మూలన ముందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పరిధిలోని రైతులంతా పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మండలంలోని మెర్లపాలెం గ్రామంలో శుక్రవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఎపి వ్యవసాయ కమిషనరేట్ డిప్యూటీ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎలుకలు వల్ల 10 శాతం వరకు పంట నష్టం వాటిల్లుతుందన్నారు. రైతులకి బ్రోమోడయోలిన్ అనే ఎలుకల నిర్మూలన మందును ఉచితంగా అందిస్తున్నామని దానిని రైతులంతా సద్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో కొత్తపేట ఎడిఎ ఎమ్‌వి.రమణ, వ్యవసాయ అధికారి పట్టాభిరామయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గున్నారు.**కాట్రేనికోన** మండల పరిధిలోని కందికుప్ప గ్రామం లో పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తూ రైతులంతా సామూహికంగా బ్రోమోడియోలైన్ మందు తో ఎలుకలను నిర్మూలించాలని కాట్రేనికోన మండల వ్యవసాయ అధికారి కె.ప్రవీణ్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎలుకల నిర్మూలనకు వినియోగించే మందు ఏ విధంగా కలుపుకోవాలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ స్వప్న తెలియపరిచారు.

కొనసాగిన 'టిడిపి' నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి.

రామచంద్రపురం చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్ష లు శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. రామచంద్రపురం టిడిపి కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రిలే నిరాహార నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి పాల్గొని మద్దతు గా సంఘీభావం తెలియజేసారు. ఈ దీక్షా కార్యక్రమంలో మేడిశెట్టి సూర్య నారాయణ, మేడిశెట్టి రవికుమార్, జాస్తి విజయలక్ష్మి, వంజరపు రాజేశ్వరి, బళ్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న వారికి సాయంత్రం నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు కొమరిన వీర్రాజు తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. **మండపేట** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం వివిధ వర్గాల నుండి సంతకాలు, అభిప్రాయాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ నిరాహారదీక్ష చేపట్టిన నాయకులకు మండపేట నాయకులు మాజీ ఎంఎల్‌సి వివివి చౌదరి తదితరులు సంఘీభావం తెలిపి దీక్షను విరమింప చేశారు.

మాట్లాడుతున్న రెడ్డి సుబ్రహ్మణ్యం

నేరాలు ఘోరాలు

హత్య కేసులో మరో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

ఈదరపల్లిలో ఈ నెల1న జరిగిన పోలిశెట్టి రామకష్ణ కిషోర్ హత్యకు సంబంధించి పోలీసులు మరో ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేశారు. వివరాలను అమలాపురం డిఎస్‌పి వెల్లడించారు. ఈదరపల్లిలో ఈనెల1న అదే గ్రామానికి చెందిన పోలిశెట్టి రామకష్ణ కిషోర్ ను వ్యక్తిని కొందరు వ్యక్తులు హత్య చేసి అతనితో పాటు ఉన్న అడపా సాయిని తీవ్రంగా గాయపరిచి పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను గురువారం సాయంత్రం అరెస్ట్ చేశామని అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు. కొంకాపల్లికి చెందిన ఇందుగుల ఆనంద్ కుమార్, అల్లవరం మండలం గూడాల గ్రామానికి చెందిన మేడిద వెంకట రామకష్ణ దొరబాబు, నూకల వెంకటేష్‌లను అరెస్ట్‌చేశామన్నారు. వీరి వద్ద నుంచి మోటార్ సైకిల్ ఒకటి స్వాదీనం చేసుకున్నామన్నారు.దీంతో ఇప్పటివరకు ఈ కేసులో 16 మందిని అరెస్టు చేశామని డిఎస్‌పి తెలిపారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులను అరెస్ట్ చేయవలసి ఉందన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-మండపేట

మహిళ అదృశ్యంపై పట్టణ పోలీస్ స్టేషన్లో శుక్రవారం కేసు నమోదైంది. స్థానిక గొల్లపుంత కాలనీకి చెందిన తోట జయమ్మ ఈ నెల 21న ఉదయం ఆమె భర్త చెల్లితో వాలంటీర్ వద్దకు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. చుట్టు ప్రక్కల బంధువులు తెలిసినవారి ఇళ్ల వద్ద గాలించినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో భర్త యోహాను పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పట్టణ ఎస్ఐ కోన అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

65 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గంపేట రూరల్

రామవరం జాతీయ రహదారిపై అక్రమంగా ఆటోలలో రవాణా చేస్తున్న గంజాయిని జగ్గంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జగ్గంపేట ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలు ప్రకారం.. శుక్రవారం సాయంత్రం పాడేరు అటవి ప్రాంతం నుంచి గంజాయిని తరలిస్తున్నట్లు తమకు వచ్చిన సమాచారం మేరకు రామవరం గ్రామ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల్లో అనుమానంగా ఉన్న రెండు ఆటోలను పరిశీలించారు. అందులో 65 కేజీల గంజాయి ఆటోలో తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనలో 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న రెండు ఆటోలను నేడు కోర్టులో హాజరుపరచనున్నట్లు సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐ నాగార్జున రాజు లు తెలిపారు.

పోక్సో కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పోక్సో కేసులో నిందితునికి పదేళ్ల జైలు, జరిమానా విధిస్తూ పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి ఎల్.వెంకటేశ్వర రావు శుక్రవారం తీర్పు ఇచ్చారు. 2017జూన్ 1న కొంతమూరు, సంతోష్ నగర్‌కు చెందిన సుంకర రామకృష్ణ అర్ధరాత్రి సమయంలో 11 సంవత్సరాల కూతురుపై లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటనపై బాధితరాలు అమ్మమ్మకి తెలియజేసి రాజానగరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై అప్పటి డిఎస్‌పి (ఈస్ట్ జోన్) కె.రమేష్ బాబు సమగ్ర దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. జిల్లా పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ పితాని శ్రీనివాసరావు ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. పోక్సో స్పెషల్ కోర్ట్ జడ్జి కేసు విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు అయినందున పై విధంగా జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

ఏలేశ్వరం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ప్రస్తుత మేనేజర్ కె.శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమిషనర్ కెఎ.కొండలరావు యలమంచిలి మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకారంతో నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనను చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైస్ చైర్ పర్సన్‌లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, వైసిపి జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు అభినందించారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం

వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ రాజు పుట్టినరోజు వేడుకలు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు ఆధ్వర్యంలో పినిపే విశ్వరూప్ ఫాలోవర్స్ కువైట్ ఎన్నారై గ్రూప్ అధినేత మోకా సువర్ణ రాజు ఆర్థిక సాయంతో అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.5వేల నగదు అందజేశారు. అమలాపురం తోట్లపాలెంకు చెందిన కొల్లు కనకదుర్గ అనారోగ్యంతో బాధపడుతోందన్న విషయం తెలుసుకున్న కోనసీమ వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగవరపు పరశు రాముడు ఆధ్వర్యంలో మందులు, 5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధనాల విగ్నేశ్వర రావు, బొంతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

26న ఎస్ఎఫ్ఐ చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-కాకినాడ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 26న చేపట్టిన చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం బాలాజీ చెరువు సెంటర్‌లోని పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.వరహాలు, ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేశాయన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను మొత్తం కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణ చేస్తోందని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని నూతన జాతీయ విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, సిద్దు, లోవరాజు, వెంకటేష్, గోపాల్, సాయిత్, సంజయ్, చిన్ని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పొరపాటు వ్యాఖ్యలపై సతీష్ విచారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇటీవల ఒక పత్రికా సమావేశంలో నిషేధిత పదాలను పొరబాటున మాట్లాడినందుకు చింతిస్తున్నానని, మరల ఇటువంటి పొరబాట్లు జరుగకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తానని జనసేన నాయకులు డేగల సతీష్ విచారం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ధన్వంతరి నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుందరపల్లి గోపాలకృష్ణ సమక్షంలో ఆయన మాట్లాడుతూ ప్రజాజీవితంలో ఉన్న తనకు అన్ని సామాజిక వర్గాలూ సమానమేనని,. జరిగిన పొరాబాటుకు చింతిస్తున్నానని ఆయా సామాజిక వర్గానికి చెందిన నాయకులు, ప్రజలకు మన్ణపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బడే కృష్ణ, పొన్నాడ సత్యనారాయణ, అట్ల సత్యనారాయణ, కొమ్మన తాతారావు, కోట ఉమా అచ్యుత రమణ, రామవరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సత్యవతి, రాజు మృతి టిడిపికి తీరని లోటు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు చిక్కాల సత్యవతి, 10వ డివిజన్ కమిటీ సభ్యులు తిక్కాడ రాజు మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండబాబు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలో చిక్కాల సత్యవతి మృతి చెందారని, సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి తిక్కాడ రాజు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, అంబటి చిన్నా, పలివెల రవి, కొల్లాబత్తుల అప్పారావు, బంగారు సత్యనారాయణ, ఒమ్మి బాలాజీ, గుజ్జు బాబు, చింతా పేర్రాజు, పంతాడి రాజు, గదుల సాయిబాబా పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వడ్లమూరులో రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. రూ.39 లక్షలతో ఇంటింటికీ కుళాయి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి కంటే ప్రభావతి, మిరియాల రాజా, వైసిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంటే వీర రాఘవరావు, ఇనుకొండ వీర విష్ణు చక్రం పాల్గొన్నారు.

క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడలు

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల బాలికలకు నిర్వహించిన క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. స్థానిక మహారాణి కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ పోటీల ముగింపు సభలో పెద్దాపురం ఎంఇఒలు శర్మ, శివరామకృష్ణ చౌదరి, ఎంఇఒలు శివరామకృష్ణ, పుల్లయ్య మాట్లాడుతూ బాలురకు గురువారం, బాలికలకు శుక్రవారం ఈ పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీలను యార్లగడ్డ బంగార్రాజు ఆధ్వర్యంలో, కన్వీనర్ వరసదనం, ఉమా మహేశ్వరరావు, వెంకటేష్, విశ్వేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఇబ్రహీం, వీరబాబు, శ్రీనివాస్, సునయినా, జయలక్ష్మి, అరుణ, రవి, లక్ష్మి, శేఖర్ తదితరులు పర్యవేక్షించారన్నారు.

మృతుల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-రామచంద్రపురం

పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా డొక్కా సీతమ్మ ఆసరా పథకం తరపున నియోజకవర్గంలో ఎనిమిది మంది మృతుల కుటుంబాలకి శుక్రవారం నిత్యావసర సరుకులను అందజేశారు. అన్నయ్యపేటకు చెందిన కుర్మాదేవి, పాతకోటకు చెందిన జనిపెల్ల పెద్దవెంకటరావు, గుమ్మడి అనసూయ, ఎండగండి గ్రామస్తులు పలివెల మంగయమ్మ, పండు సుబ్బారావు, లూకా శేష, సత్యవాడకు చెందిన కాండ్రకోట మోహన్, దంగేరు గ్రామానికి చెందిన వడ్డే గోవిందలు ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను ట్రస్ట్ చైర్మన్ పోలిశెట్టి చంద్రశేఖర్, అన్నయ్య పోలిశెట్టి శ్రీనివాస్ పరామర్శించి వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఎస్‌పిఎఫ్ కీలకం

ప్రజాశక్తి-రాజోలు

కమాండెంట్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

ప్రభుత్వ ఆస్తులు, ముఖ్యమైన వ్యక్తుల రక్షణలో ఎపి ప్రత్యేక రక్షణ దళం కీలక భూమిక పోషిస్తోందని ఎస్‌పిఎఫ్ రాజమహేంద్రవరం కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు అన్నారు. శుక్రవారం రాజోలు మండలం పొదలాడ శుభమ్ గ్రాండ్ నందు నిర్వహించిన దర్బార్‌కు ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత అయన పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జరిగిన దర్బార్ లో అయన మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో ఉన్న ఒఎన్‌జిసి బావుల వద్ద గస్తీ నిర్వహిస్తూ ఎటువంటి ప్రమాదాలు, విధ్వంసాలు, దొంగతనాలు జరగకుండా, మొబైల్ పెట్రోలింగ్ చేస్తూ నిరంతరం సాయుధ దళాలతో ఎస్.పి.ఎఫ్ పహారా నిర్వహిస్తోందన్నారు. అనంతరం సిబ్బంది విధివిధానాలు, కర్తవ్యాలపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ ఒ.కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినది

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం నగర పంచాయతి, నీలిపేటకు చెందిన కొవ్వూరు వీరలక్ష్మికి చెందిన రిజిస్ట్రేషన్ నెం. 322 లో 72.22 చ॥గ॥ నివేశన స్థలంనకు దస్తావేజు నెం. 3710/2010, ది. 10-09-2023వ తేదీన ఏలేశ్వరం నుండి కాకినాడ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

కొవ్వూరి వీరలక్ష్మి
డో.నెం. 7-306/ఎ, నీలిపేట,
ఏలేశ్వరం మండలం, కాకినాడ జిల్లా
సెల్: 7569837378

గ్రామపంచాయతి కార్యాలయం, మామిడికుదురు

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

రి.క. నెం.3/2023 — తేది:21-09-2023

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు చేయుటకు వ్యక్తి సేవలు అవసరమై ఉన్నందున సీలు వేసిన టెండర్లు ఈక్రింది సంతకం చేసిన వారికి ది. 21-09-2023 నుండి ది. 25-09-2023 తేది సోమవారం మధ్యాహ్నం గం॥ 2.00 ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సమర్పించవలెను. అదేరోజు గం॥ 3.00 లకు టెండర్లుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండర్లుకు షెడ్యూలులో చూపిన విధముగా రుసుములు చెల్లించి టెండర్లు వేయవలెను.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	ది. 01-10-2023 నుండి 30-09-2025 వరకు వ్యక్తి సేవలు వినియోగమునకు గ్రామపంచాయతి నిర్దేశించిన పనులు చేయుటకు	రూ. 500/-

నోట్: 1. గ్రామపంచాయతీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపు చేయబడును.
2. టెండరుదారు సర్పంచ్ / గ్రామ కార్యదర్శి వారి ఆదేశముల ప్రకారం పని చేయవలెను.
3. టెండర్లు ఆమోదించుటకు, తిరస్కరించుటకు గ్రామపంచాయతి యొక్క నిర్ణయంపై ఆధారపడి యుండును.
4. విద్యార్హత ఏదైనా డిగ్రీ పొంది ఉండవలెను.

సం/- గౌస్ మొహిద్దీన్
సర్పంచ్
గ్రామపంచాయతి, మామిడికుదురు

సం/- పి.వి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, మామిడికుదురు

ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మార్పులు

కాకినాడ : ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో వినూత్న మార్పులు తీసుకొస్తున్నామని జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాద్ రాజు తెలిపారు. శుక్రవారం సెనేట్ హాల్లో యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో 15వ అనుబంధ కళాశాలల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకుల జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసి మాట్లాడారు. రిజిస్ట్రార్ ఎల్.సుమలత, ఒఎస్ఒ డి.కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపల్ ఎంహెచ్ఎం.కష్ణప్రసాద్ పాల్గొన్నారు.

వేలంపాట ద్వారా ఆదాయం

తాళ్లరేవు : శిథిల స్థితికి చేరుకున్న రెండు పాఠశాలలకు శుక్రవారం వేలం నిర్వహించారు. సుంకరపాలెం పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి సుధా అధ్యక్షతన వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన నాగబత్తుల వెంకటేశ్వర్లు హెచ్చు పాట ద్వారా వేలం దక్కించుకున్నారు. మోడల్ స్కూల్‌కు వేలం నిర్వహించగా కొల్లు శ్రీనివాస్ రూ.91 వేలకు వేలం దక్కించుకున్నారు. సూపరింటెండెంట్ మోహన్ కృష్ణ, రెడ్డి బాబు, కార్యదర్శి నున్న శంకర నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో తనిఖీ

ఏలేశ్వరం : ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌ను ఆర్‌జెడి డాక్టర్ సి.కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, సిబ్బంది కళాశాల రికార్డులు పూర్తిస్థాయిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ విషయంలో రాజీ పడద్దని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమం

ఉప్పలగుప్తం : సిఎం జగన్ పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్ న్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయిచెరువులో శుక్రవారం నిర్వహించిన గడప..గడపకూ కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజ, ఉప సర్పంచ్ మోకా శ్రీను, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఉరేసుకుని వ్యాపారి ఆత్మహత్య

ప్రజాశక్తి-యానాం

యానాం ప్రాంతంలో స్థానిక గోపాల్ నగర్ కి చెందిన కూరగాయల వ్యాపారి మాగాపు వీరభద్రరావు(55) గురువారం రాత్రి విష్ణాలయం వీధిలో ఉన్న తన కూరగాయల దుకాణంలో తాడుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వికలాంగ విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి-యానాం

ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ వికలాంగ ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు సామాజిక బాధ్యతగా స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాల విద్యార్థులు రూ.10 వేలను అందించారని ప్రిన్సిపాల్ మార్తాండ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థులను రీజెన్సీ సంస్థల చైర్మన్ డాక్టర్ జిఎన్.నాయుడు అభినందించారు.

సాహితి పురస్కారానికి శిఖామణి ఎంపిక

ప్రజాశక్తి-యానాం

శిఖామణి

యానాంకు చెందిన ప్రముఖ కవి, విమర్శకుడు, కవిసంధ్య సంపాదకుడు డాక్టర్ శిఖామణి పాలకొల్లుకు చెందిన బుంగా లలితా మాధవరావు స్మారక సాహితీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు తమ తల్లిదండ్రుల పేరు మీద ఈ పురస్కారం ఏర్పాటు చేసినట్లు విశ్రాంత ఉపాధ్యాయిని బుంగా జెస్సికళ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 24న పాలకొల్లులో జరిగే పురస్కార సభలో శిఖామణికి రూ.20వేల నగదు, జ్ఞాపికను అందజేయనున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీశ్రీ తెలిపారు. శిఖామణికి పలువురు అభినందనలు తెలిపారు.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 110/2022

Between:
బోనగిరి సత్యనారాయణ, S/o. చిన్న వెంకట్రాజు, హిందు, వయస్సు 48 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. –వాది
మరియు
వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రథం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. –ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం — అడ్వకేట్స్
ది.22-09-2023 — అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 20/2022

Between:
గుణ్ణం సూర్యకుమారి, W/o. రామకృష్ణ, హిందు, వయస్సు 38 సం॥లు, గృహిణి, R/o. Door No. 14-105, దుర్గమ్మ గుడి వీధి, ఏడిద కొత్తూరు గ్రామం, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. –వాది
మరియు
చిగిలిపల్లి పైడినాయుడు, S/o. చిగిలిపల్లి పోతినాయుడు, హిందు, వయస్సు 58 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 5-9-29, ఆంధ్రాబ్యాంకు వీధి, తర్వాణిపేట, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. –ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన తనఖా బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 16-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం — అడ్వకేట్స్
ది.22-09-2023 — అనపర్తి

In the Court of Honourable VI Addl. District Judge, Kakinada
A.S. No.24/2023

Between:
Penumalla Kameswari (Died) and Others ...*Appellants*
AND
Kanneedi Balarama Murthy and Others ...*Respondents*

TO: *R-2:* Kanneedi Papa, W/o. Balarama Murthy, Aged 61 Years, House Wife, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.
R-5: Kanneedi Ravi Kumar, S/o. Balarama Murthy, Aged 31 Years, Agricultural Coolie, Seetharamapuram, Tallarevu Mandal, Kakinada Dist.

పై నెంబరు అప్పీలులో 2వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.18-10-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై అప్పీలును మీ పరోక్షమున తీర్మానించబడును.

వింజమూరి వెంకటరావు
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98865 50610

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 254/2022

Between:
నేరెళ్ళ వెంకట రంగయ్య గుప్తా, S/o. చిన్న వెంకట సుబ్బయ్య, హిందు, వయస్సు 67 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 74-11-10, ప్రకాశ్ నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. –వాది
మరియు
బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. –ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 27-09-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 27-09-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం — అడ్వకేట్స్
ది.22-09-2023 — అనపర్తి

దావా నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 111/2022

Between:
బోనగిరి నాగ కుమార్, S/o. చిన్న వెంకట్రాజు, హిందు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 23-1-47, పెద్ద గొల్లపుంత, మండపేట, మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు J.C.J.C. –వాది
మరియు
వెదురుపర్తి లింగరాజు, S/o. రామచంద్రమూర్తి, హిందు, వయస్సు 46 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 9-2-37, రథం వీధి, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. –ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 05-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 05-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం — అడ్వకేట్స్
ది.22-09-2023 — అనపర్తి

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు
O.S. No. 255/2022

Between:
బల్లా సత్యనారాయణ, S/o. వెంకటేశ్వరరావు, హిందు, వయస్సు 53 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 86-24/1, మంతెన గార్డెన్స్, వి.యల్.పురం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి J.C.J.C. –వాది
మరియు
బల్లా సోమరాజు, S/o. మల్లేశ్వరరావు అనే మల్లిఖార్జునరావు, హిందు, వయస్సు 40 సం॥లు, వ్యాపారం, R/o. Door No. 14-9-2, పాటిమీద, సూర్యారావుపేట, మండపేట మండపేట మండలం, తూర్పుగోదావరి జిల్లా, (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా), ఆలమూరు J.C.J.C. –ప్రతివాది

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రాంసరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని, శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీ కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 30-10-2023వ తేదీకి పై శ్రీ కోర్టు వారి నందు వాయిదా వున్నది అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన **ది. 30-10-2023వ తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
శ్రీ మేడపాటి రవి షణ్ముఖరెడ్డి
శ్రీ గొలుగూరి బుల్లిరెడ్డి
రాజమహేంద్రవరం — అడ్వకేట్స్
ది.22-09-2023 — అనపర్తి

ప్రకటన
మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి Cum జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ 1st క్లాస్ వారి కోర్టులో
O.S. No. 241/2021

బిట్వీన్:
శిరిగిన వెంకట రామారావు –వాది
మరియు
కొల్లంశెట్టి వెంకట దుర్గారావు –ప్రతివాది

పై నంబరు గల దావాను ప్రతివాది కొల్లంశెట్టి వెంకట దుర్గారావు, తండ్రి: బాలకృష్ణమూర్తి, మునిపల్లి (V), నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా అను మీపై శిరిగిన వెంకట రామారావు, S/o. వెంకట్రావు, వేలివెన్ను, ఉండ్రాజవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా అను వారు పై కోర్టులో ప్రామిసరీ నోటు దావా దాఖలు చేసినారు. మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా **ది. 03-10-2023 కి వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 నిమిషములకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియపరచగలరు. లేని ఎడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది: 03-10-2023

స్థలం: తణుకు — **T.NEHRU,** Advocate
తేది: 19-9-23 — Tanuku, Cell: 9441687559